క్లుప్తంగా

భారత రాజ్యాంగ గ్రంథం పంపిణీ చేయాలి



ఇచ్చోడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ధర్మ సమాజ్‌పార్టీ నాయకులు

ఇచ్చోడ/ఉట్నూర్‌రూరల్: దేశంలో ప్రతీ పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథం ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇచ్చోడలో తహసీల్దార్ మోహన్‌సింగ్‌కు, ఉట్నూర్‌లో ఆర్డీవో, తహసీల్దార్, పోలీసుస్టేషన్లలో మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు ఉచితంగా రాజ్యాంగ గ్రంథం అందించాలన్నారు. రాష్ట్ర నాయకుడు అన్నెల లక్ష్మణ్, నాయకులు వెంకటేశ్, దర్శనాల అశోక్, పొనకంటి శేఖర్, ప్రవీణ్, లక్ష్మణ్, మచ్చ పోశెట్టి, అరవింద్, మహేశ్, అర్జున్న, హరిప్రసాద్, అజయ్, జి.అజయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఇంద్రవెల్లి: మండలంలోని దేవాపూర్‌లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, హరితహారం కార్యక్రమం, కంటి వెలుగు, మాతా శిశుమరణాలు, బాల్య వివాహాలు, రక్తహీనత, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంకుడు గుంతల గురించి ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. కళాకారుల బృందం టీమ్ లీడర్ కుమ్ర నగేశ్, కళాకారులు రాథోడ్ శంకర్, వెంకట్‌రావ్, రవీంద్ర, మురళీ, ఆశిష్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



క్రీడాకారులకు ఆర్థికసాయం అందిస్తున్న వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి

నేరడిగొండ: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతాయని వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎన్‌పీఎల్ క్రీడాకారులకు వీడీసీ తరఫున మంగళవారం రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరడిగొండలో బుధవారం నుంచి ఎన్‌పీఎల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరడిగొండ క్రికెట్ క్లబ్ సభ్యులు, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ భోజన్న, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె




ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న వీవోఏలు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గత 23 రోజులుగా కొనసాగిస్తున్నారు. మంగళవారం భీంపూర్ మండలంలో పలు శుభకార్యాలలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్‌కు వీవోఏలు వినతిపత్రం అందజేశారు. వీవోఏల మండల అధ్యక్షుడు అరుణ్, వీవోఏలు ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలో వీవోఏలు, వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఫెరోజ్ భిక్షాటన చేసి నిరసన తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు కోట్నాక్ భారిక్‌రావ్, వీవోఏలు జుగ్నాక్ రాందాస్ ఉన్నారు.

దీక్షాపరులకు ముస్లిం యువకుడు అన్నదానం



అన్నదానం చేస్తున్న మోసిన్

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని హనుమాన్ దీక్షాపరులకు అదే గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు మోసిన్ మంగళవారం అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల హవా

- ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థుల ప్రతిభ



లక్ష్మిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. ఆదిలాబాద్‌లోని ఎస్ఆర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 1000 మార్కులకు గాను చార్వితరెడ్డి, హరికృష్ణ, రాధిక అగ్రవాల్ 988 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులు గాను సుక్‌బీర్ కౌర్ 466, గులే మాధవ్ 465, కరునం నాగశ్రీ 465, బైపీసీలో 440 మార్కులు గాను అక్షయ 436, అను 435, పొడతి 435, రాథోడ్ దివ్య 433, ఆత్రం హిమాబిందు 433 మార్కులు సాధించారు.

- విద్యార్థి కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపీసీలో అభిజిత్ 966, సీహెచ్ హారతి 941, ఎం.అఖిలాష్ 916, బైపీసీలో శ్రావణి 969, సత్యపాల్ 945, యోగేష్ 934, ప్రథమేష్ 932, గాయత్రి 919, వైభవ్ 916, ఎంఈసీలో సౌమ్య 915, సీఈసీలో దినేష్ 910, హెచ్‌సీలో లక్ష్మికి 900 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆకాష్ 461, రాథోడ్ రవిత 447, బైపీసీలో ఐశ్వర్య 430, ఫర్రున్ 423, సీఈసీలో అఫ్సియ బాను 449 మార్కులు సాధించారు.



అక్షిత,

- నలంద కళాశాలకు చెందిన ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నిశిత 985, పూజ 979, బైపీసీలో ప్రణిత 969, వైష్ణవి 957 మార్కులు వచ్చాయి. జిల్లాలోని కేజీబీవీల్లో 487 మంది పరీక్షలు రాయగా, 421 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.45 శాతం నమోదైంది. వీరిలో నేరడిగొండకు చెందిన ఎంపీసీ విద్యార్థినులు అశ్విని, బోథ్‌కు చెందిన నిఖితకు 937 మార్కులు వచ్చాయి. నేరడిగొండకు చెందిన వైష్ణవి బైపీసీలో 968, తలమడుగుకు చెందిన లసిక 968 మార్కులు, సీఈసీలో జైనథ్‌కు చెందిన ఎ.మౌనిక 944, ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఇచ్చోడకు చెందిన మీర 945 మార్కులు వచ్చాయి. మహాత్మా జ్యోతిబాపూలే ఈదుల్‌సవర్గాం కళాశాలకు చెందిన అక్షిత ఎంపీసీలో 956 మార్కులు సాధించారు.

సత్తా చాటిన విద్యార్థులు



సాయిశ్రీ



నందిని



పావని



చందన



సాయికీర్తి

బోథ్: ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులాలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 1000 మార్కులకుగాను సాయిశ్రీ 984, నందిని 983, అఖిల 982, మల్లీశ్వరి 982, మనీషా 980 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో 440 మార్కులకు గాను పావని 435, చందన 432, మధుషా 431, ప్రతిభ 430, అంజలి 430 మార్కులు సాధించారు.

- కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అశ్విని 937, అక్షయ 929, బైపీసీలో మౌనిక 917, ఇంద్రజ 917 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో ఉమాదేవి 435, అఖిల 432, శ్రావణి 425, శివాణి 418 మార్కులు సాధించారు.
- స్థానిక మోడల్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నక్షత్ర 947, మాధురి 943, బైపీసీ విభాగంలో మనస్విని 976, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో దుర్గ 447, అంజలి 429 మార్కులు సాధించారు.



- వాగ్దేవి కళాశాలలో **స్పందన** బైపీసీలో 952, నితిన్ 931, మహాలక్ష్మి 912,అంకిత 905, ఎంపీసీలో కలిగేటి స్పందన 945, నిఖిత 933, అక్షయ 912, మౌనిక 910, శివకుమార్ 905 మార్కులు సాధించారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో సంధ్య 945, బైపీసీలో శ్రీజ 880, హెచ్ఈసీలో కల్పన 781, ప్రథమ సంవత్సంలో ఎంపీసీలో అర్చన 384, బైపీసీలో సంజన 379, హెచ్ఈసీలో వాణిశ్రీ 320 మార్కులు సాధించారు.

ఆదర్శలో విజయదుందుభి



ఫడ్ సందల్



కదం వైష్ణవి



పస్తాపురే అవినాష్



బి.ప్రదీప్తి

గుడిహత్నూర్: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆకుదారి అంజలి 438, బైపీసీ విభాగంలో కదం జ్యోతి, తాళ్లపల్లి సుప్రజ 418 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో దాసరి సింధూజ 463 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఫడ్ సందల్ 956, బైపీసీలో కదం వైష్ణవి 956, ఎంఈసీలో పస్తాపురే అవినాష్ 946, సీఈసీలో ప్రదీప్తి 901 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. కాగా 127 విద్యార్థుల్లో 121 మంది ఉత్తీర్ణత సాధించి 95 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

- స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 185గాను 9 మంది ఫెయిల్ కాగా 6 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. 170 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎంపీసీలో ఎం.మౌనిక 923, బైపీసీలో ఎస్.ప్రతీక్ష 897, సీఈసీలో పి.మౌనిక 852 మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు.

ప్రభుత్వ కళాశాలలో ప్రతిభ



చెవుల రాములు



తేజస్విని



చౌహాన్ వర్ష



నోలే మహేశ్

బజార్‌హత్నూర్: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆదర్శలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 91శాతం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 74.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో చెవుల రాములు 982, శ్వేత 960, విక్రంసింగ్ 944 మార్కులు, బైపీసీ విభాగంలో అక్షయ 929, అంకిత 906 మార్కులు, ఎంఈసీ విభాగంలో యోగేశ్వర్ 872, ప్రవళిక 801 మార్కులు, సీఈసీ విభాగంలో నాగమణి 774, అవినాష్ 721 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో తేజస్విని 420, బైపీసీ విభాగంలో ప్రణిత 368 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో చౌహాన్ వర్ష 872, చౌహాన్ నందిని 865, ఎంపీసీ విభాగంలో నోలే మహేశ్ 854, పద్వల్ స్వప్న 845 మార్కులు సాధించారు.

తాంసిలో..



భవ్యశ్రీ



వైష్ణవి



అంజు

తాంసి: తాంసి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 423 మార్కులతో టి.అంకిత, బైపీసీ విభాగంలో 395 మార్కులతో ఈ.అక్షయ, సీఈసీ విభాగంలో కొడప అంజు 455 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగంలో దాతాజీ వైష్ణవి 948, ఎంపీసీ విభాగంలో రామగిరి భవ్యశ్రీ 924, సీఈసీ విభాగంలో దోనకంటి సాయికృష్ణ 778 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

జూనియర్, కేజీబీవీలో విజయకేతనం



బస్సి అర్జున్



పవన్‌కుమార్



పద్వాల్ శారద

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం ఎంపీసీ విభాగంలో బస్సి అర్జున్ 965 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఎంపీసీలో సాబ్లే పవన్‌కుమార్ 955 మార్కులు సాధించి రెండో టాపర్‌గా, బైపీసీలో పద్వాల్ శారద 950 మార్కులు సాధించి మండల మూడో టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ తెలిపారు. ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో 21 మంది, ఎంపీసీలో 40 మంది, బైపీసీలో 71 మంది విద్యార్థులు పాసయ్యారు.

- కేజీబీవీ కళాశాలలో ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో 18 మంది, ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌బ్ల్యూ గ్రూప్‌లో 24 మంది, ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో 24 మంది, ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో 15 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ ప్రియాంక తెలిపారు.

కళాశాల టాపర్లుగా విద్యార్థులు



బల్లర్



గాదె ప్రణతి



సునీల్



మౌనిక



అభినయశ్రీ



గిరిజ

నేరడిగొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగంలో బల్లర్ 946, ఎంపీసీలో గాదె ప్రణతి 907, సీఈసీలో సునీల్ 854 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మౌనిక 407, బైపీసీలో అభినయశ్రీ 380, సీఈసీ విభాగంలో గిరిజ 314 మార్కులు వచ్చాయి. ప్రథమ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కోవ నిఖిత 937, బైపీసీలో వైష్ణవి 968, ఫస్టియర్‌లో ఎంపీసీ విభాగంలో సుశ్మిత 428, బైపీసీలో అంజలి 384 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు.

తలమడుగులో..



లస్సికా



నవ్య

తలమడుగు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో శ్రీనివాస్ 843, ఎంపీసీ విభాగంలో చంద్రిక 832, ఫస్టియర్ ఎంపీసీలో జశ్వంత్ 422, బైపీసీలో హారిక 381 మార్కులు సాధించారు. లింగి కేజీబీవీలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో లస్సికా 968 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. బైపీసీ విభాగంలో నవ్య 948, కేజీబీవీ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో నవ్య 419, కీర్తన 411, బైపీసీలో శాలిని 395, లక్ష్మి 376 మార్కులు సాధించారు.

సంక్షిప్త వార్తలు

మొక్కలను సంరక్షించాలి

నేరడిగొండ: మండలంలోని ఆయా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సంరక్షించేందుకు చర్యలు చేపట్టాలని డీఆర్‌డీఏ పీడీ కిషన్ అన్నారు. మండలంలోని నారాయణపూర్, వాంకిడి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో మొక్కలకు రక్షణగా గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు మొక్కలకు నీరందించాలన్నారు. ఏపీవో వసంత్, ఎఫ్ఏ సర్దార్ తదితరులు ఉన్నారు.

మినీ మహానాడు విజయవంతం చేయండి

గుడిహత్నూర్: ఉట్నూర్‌లోని ఎహెకేజీఎస్ గార్డెన్‌లో ఈనెల 11న నిర్వహించే టీడీపీ మినీ మహానాడును విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మహేందర్ ఓ ప్రకటనలో కోరారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో మహానాడు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

డీలర్ పోస్టు స్థానికులకే కేటాయించాలి

సిరికొండ: కొండాపూర్‌లోని రేషన్ షాప్ డీలర్ పోస్టును స్థానికేతరులకు కేటాయించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికేతరులకు కాకుండా గ్రామంలోని అర్హత ఉన్న స్థానికులకే డీలర్ పోస్టు కేటాయించాలని గ్రామ పటేల్ బాదుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

జియో నెట్‌వర్క్ కోసం రాస్తారోకో

బజార్‌హత్నూర్: మండలంలోని పిప్రి గ్రామంలో గత 8 రోజులుగా జియో నెట్‌వర్క్ సిగ్నల్ లేక ఇబ్బంది పడుతున్న వినియోగదారులు మంగళవారం ఇచ్చోడ, సొనాల ఆర్‌అండ్‌బీ రోడ్డు వద్ద రాస్తారోకో చేపట్టారు. తహసీల్దార్ సోము, పోలీసులు అక్కడికి చేరుకుని అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. 12 గంటల్లోగా సిగ్నల్‌ను పునరుద్ధరిస్తామని తెలపడంతో రాస్తారోకోను విరమించారు. మురళీధర్, బాపురావ్, రగన్‌రెడ్డి, బొప్పారపు నగేశ్, సతీశ్, శ్రీకాంత్, రమేశ్, అడెల్లు పాల్గొన్నారు.

రాష్ట్ర సమితి సమావేశంలో జిల్లా నాయకులు

ఎదులాపురం: గత రెండు రోజులుగా హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర సమితి సమావేశంలో ఆదిలాబాద్ నుంచి జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో ఇంటింటికీ సీపీఐలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గ్రామ గ్రామాన ప్రజా కళాకారులతో జీపు జాతతో ప్రచారం చేస్తామని తెలిపారు. వచ్చే నెలలో కొత్తగూడెంలో నిర్వహించే ప్రచార ముగింపునకు పార్టీ శ్రేణులు పాల్గొనేలా చేస్తామన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని గిరిజన కొలాం ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ విద్యార్థులకు డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ విజయ్‌బాబు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ డీడీ డాక్టర్ దిలీప్‌కుమార్ ఆదేశాలతో విద్యార్థులకు జీరో షాడో డేపై అవగాహన కల్పించామన్నారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఏడీడీవో సౌజన్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల, కన్వీనర్ లక్ష్మణ్, రవీందర్, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు పోడు భూముల సమస్యపై సమావేశం

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి జిల్లాలో గిరిజనుల పోడు భూముల సమస్యపై ఉట్నూర్‌లోని గిరిజన భవన్‌లో బుధవారం లంబాడా జేఏసీ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నామని జేఏసీ నాయకుడు జాదవ్ గోపాల్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి అఖిల భారతీయ బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా రావాలని సూచించారు. సమావేశంలో బానోత్ రామారావు, రాథోడ్‌శేషరావు, జాదవ్ రాజేశ్, రాథోడ్‌సుధాకర్, రవినాయక్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

బేల: మండలకేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం మండల వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ విస్తారక్ నాందేవ్, యువకులు, చిన్నారులతో హనుమాన్ చాలీసా పఠనం చేయించారు. బజరంగ్‌దళ్ అధ్యక్షుడు అగార్కర్ అకాశ్, సభ్యులు బర్కాడే రాము, మనోజ్ రెడ్డి, ప్రీతం, నార్లవార్ అజయ్, ఓం ప్రకాశ్, హరీశ్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల వ్యాప్తంగా ఆలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మధురనగర్ కాలనీలో హనుమాన్ మందిరం వద్ద జరిగిన హనుమాన్ చాలీసా పారాయణంలో భక్తులు పాల్గొన్నారు.

పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధికి కృషి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని 21వ వార్డు క్రాంతినగర్ పరిధిలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి మంగళవారం భూమిపూజ చేశారు. అనంతరం రూ. 45 లక్షలతో అభివృద్ధి చేసిన వైకుంఠధామాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలో రూ.4.89 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ కొండ మీన, నాయకులు కొండ గణేశ్, గోలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలి

ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన స్థలాలు అందించేలా చూడాలని పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యే జోగు రామన్నను కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులు వెంకటేశ్, మహేందర్, సురేశ్, నరేశ్, సారంగపాణి, దేవిదాస్, రవీందర్, ఏర సుధాకర్, షేక్ మోయిజ్, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాలాజీగుట్టపై ఆధ్యాత్మిక శోభ



శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం

నార్నూర్: ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల మండలమైన నార్నూర్‌లోని బాలాజీగుట్టపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. విద్యుద్దీపాలతో ఆలయం ముస్తాబైంది. గ్రామస్తులందరు ఏకమై బాలాజీగుట్టపై శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. మండల కేంద్రానికి చెందిన రాథోడ్ విఠల్, సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాప్రతిష్టాపనకు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం స్థానిక కమాన్ నుంచి బాలాజీ గుట్ట వరకు విగ్రహాలు, పల్లకీతో శోభాయాత్ర, 11న మహాపూజ, యజ్ఞం నిర్వహిస్తారు. 12న ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనతో పాటు మహాపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, జెడ్పీ రాథోడ్ జనార్దన్, ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రాథోడ్ బాపూరావ్, కోనేరు కోనప్ప, రేఖానాయక్ హాజరవుతారని పేర్కొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

ఉట్నూర్‌రూరల్: అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పేర్కొన్నారు. మండలంలోని దంతన్‌పల్లి, లక్కారం, ఉట్నూర్, శ్యాంపూర్ గ్రామాల్లో మంగళవారం 105 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, సర్పంచ్ రాథోడ్ జనార్దన్, మల్లిక, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మండలంలోని మోతీరాంగూడకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మెస్రం సోనిరావు, దంతన్‌పెల్లికి చెందిన లచ్చన్న ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రేఖానాయక్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.



అధికారులు చల్లగా ఉండాలని..

అదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం లక్కీ డ్రా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారి సౌకర్యార్థం కూలర్లు ఏర్పాటు చేశారు. వీటిల్లో సాధారణ నీటిని నింపాల్సిన సిబ్బంది మినరల్ వాటర్‌ను పోయడం గమనార్హం. పలు కాలనీల్లో కుళాయి నీరు రాక జనం తిప్పలు పడుతుంటే అధికారుల కోసం కూలర్లలో మినరల్ వాటర్‌ను నింపడం చర్చనీయాంశంగా మారింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

